
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

5 సిద్దిపేట

మంగళవారం 7 జనవరి 2025

డ్రంకెన్ డ్రైవ్‌లో 25 మందికి జరిమానా

గజ్వేల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనాలు నడిపిన 25మందికి రూ.26,500 జరిమానా, ఒక వ్యక్తికి రెండు రోజుల జైలుశిక్షను విధించారు. గజ్వేల్ అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక తీర్పును వెలువరించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళీ తెలిపారు. కొన్ని రోజుల క్రితం గజ్వేల్‌లోని ఆయా చౌరస్తాల్లో డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు జరిపారు. పట్టుబడ్డ వారిని గురువారం కోర్టులో హాజరుపరచగా, విచారణ చేపట్టిన న్యాయమూర్తి తీర్పును చెప్పారు.



దుబ్బాక మండలం హబ్షీపూర్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని తీసుకెళ్తున్న పోలీసులు

రైతు భరోసా తగ్గింపు

నయవంచనే

కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.15వేలు ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు రూ.12వేలు ప్రకటించి రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులపై రాస్తారోకోలు చేపట్టారు.

8వ పేజీలో



రెవెన్యూ డివిజన్ సాధించే వరకు పోరాటం

- జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య
- చేర్యాల నుంచి 80 వాహనాల్లో కలెక్టరేట్ వరకు ర్యాలీ

8వ పేజీలో



ముగ్గురు చిన్నారులు

అనారోగ్యంతో మహిళ మృతి

- విషయం తెలిసి భర్త అదృశ్యం
- అనాథలైన ముగ్గురు పిల్లలు
- చందాలు వేసుకుని అంత్యక్రియలు

గజ్వేల్, జనవరి6(ఆంధ్రజ్యోతి): "అయ్యో పాపం.. నాగమణి ఎంత పని అయిపాయే... కట్టుకున్న భర్త నీ మృతివార్త విని అదృశ్యమైతే... నీ కడుపున పుట్టిన బిడ్డలు అటు తండ్రి కానరాక, ఇటు నీ మృతదేహాన్ని చూస్తూ కంటినిండా ఎడువవట్టిరి... అంత్యక్రియలకు డబ్బు లేక, చేసే దిక్కు లేక ఇంత ఆగమాయే.. అంటూ అక్కడున్న వారు కన్నీరు పెట్టుకున్నారు. ముగ్గురు పిల్లలు తల్లి, తండ్రి లేక దిక్కులేని వారిగా మారిన సంఘటన గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్‌లో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దర్శనం నాగమణి (32) వారం రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ గాంధీ ఆసుపత్రిలో ఆదివారం సాయంత్రం మృతిచెందింది. విషయం తెలిసి భర్త నర్సింహులు కనిపించకుండా పోయాడు. విషయం తెలిసిన బంధువులు మృతదేహాన్ని గ్రామానికి చేర్చారు. తల్లి అలా చూసి ముగ్గురు కుమారులు రాజేందర్ (7), హరికృష్ణ (5), చందు(3) గుక్కపెట్టి ఏడ్చారు. నర్సింహులు అదృశ్యమై 24 గంటలు గడుస్తున్నా ఆచూకీ తెలియకపోవడంతో ఏం చేయాలో తెలియక గ్రామస్థులు, కులస్థులు చందాలు వేసుకుని అంత్యక్రియలను పూర్తి చేశారు.

మహిళలే కీలకం

- జిల్లాలో 9,77,924 మంది ఓటర్లు
- పురుషులకంటే అతివలే అధికం

- భారీగా పెరిగిన యువతీ యువకుల ఓట్లు
- వచ్చే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు ఇదే జాబితా
- తాజాగా ప్రకటించిన ఎన్నికల సంఘం
- ఇక ఎలక్షన్ రిజర్వేషన్ల కోసం ఎదురుచూపు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు జాబితా సిద్ధమైంది. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సోమవారం ఎన్నికల సంఘం ఈ జాబితాను ప్రకటించింది. హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో 9,77,924 మంది ఓటర్లు ఉన్నట్లుగా లెక్క తేల్చారు. గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఈ జాబితా ప్రకారమే ఓటర్లు తమ తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,సిద్దిపేట, జనవరి 6

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన తుది ఓటరు జాబితాను ప్రకటించడంతో ఎన్నికల్లో పోటీచేయనున్న ఆశావహులు సమాయత్తమవుతున్నారు. ఇదే చివరి జాబితా అంటూ ప్రచారం జరగడంతో ఎవరెవరి ఓట్లు ఉన్నాయో.. ఎవరెవరివి మిస్సయ్యాయో ఆరాతీసే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తంగా సోమవారం ప్రకటించిన జిల్లా ఓటర్ల జాబితా 10లక్షల ఓట్ల మార్కుకు చేరువైంది.

తొలి ఓటర్లు 30వేలమందిపైనే..

వచ్చే ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునేవారి సంఖ్య 30 వేల పైగానే ఉండడం విశేషం. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో 9,61,361 మంది ఉన్న జిల్లా ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 9.77 లక్షలకు చేరింది. అయితే చనిపోయినవారు, ఇతర ప్రాంతాలకు బదిలీ చేసుకున్నవారిని తొలగించగా కొత్తగా 16వేల ఓట్లు పెరిగినట్లు నమోదు చేశారు. యేటా కొత్త ఓటర్ల సంఖ్య 30వేలకు పైగానే ఉంటుంది. ఈసారి కూడా ఇదే రిపీట్ అయినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వీరంతా యువతీయువకులే కావడంతో తాజా రాజకీయాలకు వీరి తీర్పు కీలకం కాబోతున్నది.



జిల్లాలోని ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
హుస్నాబాద్	1,23,083	1,27,837	06	2,50,926
సిద్దిపేట	1,11,509	1,22,459	71	2,40,039
దుబ్బాక	97,653	1,03,859	00	2,01,512
గజ్వేల్	1,40,207	1,45,235	05	2,85,447
మొత్తం	4,78,452	4,99,390	82	9,77,924

మహిళా తీర్పు ఎవరికో..

జిల్లాలో పురుషుల కంటే మహిళల ఓట్లే అధికంగా ఉన్నట్లు తాజా జాబితా ద్వారా మరోసారి స్పష్టమైంది. హుస్నాబాద్ నియోజకవర్గంలో 4వేల మంది, సిద్దిపేటలో 11వేల మంది, దుబ్బాకలో 6వేల మంది, గజ్వేల్‌లో 5వేల మంది మహిళా ఓటర్లు పురుషులను మించి ఉన్నారు. ప్రతీసారి ఎన్నికల్లో రాజకీయ నాయకులు మహిళల ఓట్లనే టార్గెట్ చేస్తుంటారు. పోలింగ్ శాతం కూడా మహిళలదే ఎక్కువగా ఉండడం వల్ల వీరి ఓట్లే గెలుపోటములను నిర్ణయిస్తుంటాయి. ఈసారి కూడా మహిళల ఓట్లకే డిమాండ్ పెరగనున్నది.

రిజర్వేషన్లకు ఎదురుచూపు..

ఇప్పటికే బీసీ కులగణన పూర్తయ్యింది. ఓటర్ల జాబితా కూడా విడుదలైంది. ఇక రిజర్వేషన్లను ప్రకటించాల్సి ఉంది. ఎన్నికల నోటిఫికేషన్లతోపాటు

మిగతా 8వ పేజీలో...



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

ప్రజావాణికి 96 దరఖాస్తులు

- అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేటకలెక్టరేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో భూసంబంధిత, రెండు పడక గదుల ఇళ్ల, ఆసరా పింఛన్లు ఇలా మొత్తం కలిపి 96 దరఖాస్తులు వచ్చాయని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి ద్వారా ఫిర్యాదుదారుల నుంచి ఆయన దరఖాస్తులను స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లిలో 2022-23లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డెయిరీ ఫామ్ మంజూరైందని, ఇప్పటివరకు దానికి సం బంధించిన గేదెలు, సబ్సిడీ నగదు మంజూరు కాలేదని లబ్ధిదారులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో తమకు ఉపాధి లేక కుటుంబ పోషణకు ఇబ్బంది ఏర్పడుతుందని, మంజూరైన డెయిరీఫామ్‌లో పాడి గేదెలను, సబ్సిడీ విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.
- గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూళ్లలో జర్నలిస్టుల పిల్లలకు 1-10 తరగతి వరకు ఉచితం లేదా 50 శాతం రాయితీ ఇవ్వాలని జీవో ఇచ్చినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలుతీసుకోవాలని తెలంగాణ దళిత, గిరిజన వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

చిన్నకోడూరు తహసీల్‌లో అవకతవకలు

చిన్నకోడూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో అవకతవకలు జరిగాయని, ఈ విషయమై ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని బీజేపీ చిన్నకోడూరు మండల అధ్యక్షుడు సురగోని శేఖర్‌గౌడ్ తెలిపారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌టీఐ చట్ట ప్రకారం దరఖాస్తు చేసుకోగా వచ్చిన సమాచారంలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. రెవెన్యూ రికార్డుల్లో, సర్టిఫికెట్లు, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారీలో అవకతవకలు జరిగాయన్నారు. ఈ విషయంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని, ప్రభుత్వ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్థిక క్రమశిక్షణ పాటించని బీఆర్ఎస్

- అట్టహాసాలకు వెళ్లి రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసింది
- గౌరవెల్లి ప్రాజెక్టుతో నియోజకవర్గం సస్యశ్యామలం
- వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



యోగాసనాలు వేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్/అక్కన్నపేట, జనవరి 6(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించలేదని, అట్టహాసాలకు వెళ్లి చిన్నాభిన్నం చేసిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో ఒక్కరేషన్ కార్డు కూడా ఇవ్వలేని బీఆర్ఎస్‌కు విమర్శించే అర్హత లేదన్నారు. రైతుభరోసా కింద రైతులకు రూ. 12 వేలు ఇవ్వడం ఇష్టం లేదా అనేది బీజేపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. గుట్టలకు, చెరువులకు రైతు భరోసా ఇవ్వమంటారా..? అని ప్రశ్నించారు. బీజేపీకి రైతులపై ప్రేమ ఉంటే మేము ఇస్తున్న రూ.12వేలకు మీరు రూ. 12 వేలు జమచేయాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతు రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందా? అని ప్రశ్నించారు. మోదీకి డ్రెస్సింగ్ మీద తప్ప దేశ ప్రయోజనాల మీద లేదన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా ఇస్తామన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ తిరుపతిరెడ్డి, బంక చందు, కౌన్సిలరు చిత్తారి పద్మ, వల్లపు రాజు, అక్కు శ్రీనివాస్, పున్న సది తదితరులున్నారు.

క్రీడల్లో విద్యార్థులు రాణించాలి..

రాష్ట్రస్థాయిలో జరిగే ప్రతి క్రీడలో హుస్నాబాద్ విద్యార్థులు రాణించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై ఆయన మార్నింగ్ వాక్ చేసి క్రీడకారులతో మాట్లాడారు. ఎంఎండీ సభ్యుల తో కలిసి ఆయన యోగాసనాలు వేశారు. లవ్ ఎంఎండీ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

జర్నలిస్టులందరికీ నివాస స్థలాలు

గ్రామీణ ప్రాంత జర్నలిస్టులందరికీ నివాస స్థలాలు అందిస్తామని, ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్‌లోని 40 మంది జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఇంకా ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టులకు కూడా మంజూరు చేస్తామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జర్నలిస్టులందరికీ స్థలాలు వచ్చేలా కృషి చేస్తామన్నారు.

కాలువల నిర్మాణానికి నిధులు

"ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశాం. ఇందుకు రైతులు సహకరించాలి. త్వరలోనే కాలువలు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం అక్కన్నపేట మండలం రామవరంలో రూ.25 కోట్లతో చేపట్టే హుస్నాబాద్-రామవరం డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చౌటపల్లిలో రైతుల సహకారంతో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఇండస్ట్రియల్ పార్కును నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి, మత్స్య సంపద, ఆయిల్ పామ్ సాగుతో లాభాలు పొంది అభివృద్ధి చెందాలని కోరారు. హుస్నాబాద్ నుంచి రామవరం వరకు నిర్మించే డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పది నెలల్లో పూర్తిచేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రామవరం నుంచి కొమురవెల్లికి వెళ్లడానికి రహదారిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇదే మండలంలో రూ.25 కోట్లతో అంతకపేట నుంచి భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వరకు నిర్మించే డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. సర్వే పూర్తి కాగానే ఎలాంటి పైరవీలు లేకుండా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు. రాబోయే రోజుల్లో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉంచేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఆర్డీవో రామ్మూర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ గౌడ్, తదితరులున్నారు.

పసందుగా పచ్చికందుల పండుగ

- తెలంగాణ వంటకాల ప్రదర్శన
- సీజనల్ ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన

7



సమగ్ర శిక్షా ఉద్యోగులు వెనక్కి!

- విధుల్లో చేరిన పలువురు..

సంగారెడ్డిఅర్బన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్షా ఉద్యోగులు విధుల్లోకి చేరేందుకు సిద్ధమయ్యారు. కేజీబీవీల్లో పనిచేసే స్పెషల్ ఆఫీసర్లు, సీఆర్‌టీలతో పాటు ఎంఆర్‌సీ, కాంప్లెక్స్ స్కూల్ పరిధిలో పనిచేసే ఉద్యోగులు, సీఆర్‌పీలు సైతం పలువురు సోమవారం సాయంత్రం రిపోర్ట్ చేసినట్లు విద్యాశాఖ అధికార వర్గాలు తెలిపాయి. సమగ్ర శిక్షా ఉద్యోగులు 31 రోజులుగా కలెక్టరేట్ వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. అయితే క్రమబద్ధీకరణపై ఉద్యోగులతో ప్రభుత్వం పలు దఫాలుగా జరిపిన చర్చలు విఫలమైన విషయం విదితమే. క్రమబద్ధీకరణ సాధ్యం కాదని సర్కారు తేల్చిచెప్పగా, వెంటనే విధుల్లో చేరాలని లేకపోతే టర్మినేట్ చేస్తామని వారం కిందటే హెచ్చరించింది. సోమవారం ఉద్యోగులతో సర్కారు చర్చలు జరిపింది. నాన్ ఫైనాన్షియల్ హామీలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో సోమవారం సాయంత్రం నాటికి కేజీబీవీల్లో పనిచేసే 22 మంది స్పెషల్ ఆఫీసర్లు, 130 మంది సీఆర్‌టీలు, 160 మంది నాన్‌టీచింగ్ సిబ్బంది విధుల్లో చేరినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

పెయింటింగ్.. వెయిటింగ్..!

- స్కూళ్లకు రంగులు వేయాలని నిధులు.. రెండేళ్లుగా స్టోర్‌రూంలో డబ్బాలు

మద్దూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): 'మన ఊరు-మనబడి' ద్వారా గత ప్రభుత్వం విద్యాభివృద్ధికి సకల సౌకర్యాలు కల్పించేందుకు 2021-22లో పథకాన్ని ప్రారంభించినా కాంట్రాక్టర్లు పనులను పూర్తిచేయడంలేదు. మొదటి విడతగా జిల్లాలో 343 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇందులో 186 ప్రాథమిక పాఠశాలలు, 33 ప్రాథమికోన్నత పాఠశాలలు, 121 ఉన్నత పాఠశాలలున్నాయి. మద్దూరు ఉమ్మడి మండలంలోని 13 పాఠశాలలు మన ఊరు మనబడి కింది ఎంపికయ్యాయి. జిల్లాలో సుమారు 80 పాఠశాలలకు పైగానే పనులు పూర్తయినట్లు సమాచారం.

మొదటి విడతలో..

మనఊరు మనబడి కింద మొదటి విడతలో ఉమ్మడి మద్దూరు మండలంలోని 13 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇందులో 7 పీఎస్(ప్రైమరీ హైస్కూల్), 1 యూపీఎస్, 5



పెయింటింగ్‌కు నోచని సలాఖ్‌పూర్ హైస్కూల్



మద్దూరు ప్రైమరీ హైస్కూల్‌లో రెండేళ్లుగా స్టోర్‌రూంలో మూలుగుతున్న కలర్ డబ్బాలు

హైస్కూల్స్ ఉన్నాయి. మద్దూరు పీఎస్‌కు రూ.58.04లక్షలు, హైస్కూల్‌కు రూ.54.31 లక్షలు, రేబర్తిలో పీఎస్‌కు రూ.18. 27 లక్షలు, హైస్కూల్‌కు రూ. 37.59 లక్షలు, సలాఖ్‌పూర్ పీఎస్‌కు రూ. 20.79 లక్షలు, హైస్కూల్‌కు రూ.73.55 లక్షలు, గాగిళ్లాపూర్ పీఎస్‌కు రూ.25.86లక్షలు, వల్లంపట్ల యూపీఎస్‌కు రూ.37.09లక్షలు, దూళిమిట్ట మండలం బైరాన్‌పల్లి పీఎస్‌కు రూ.29. 23 లక్షలు, హైస్కూల్‌కు రూ. 34.84 లక్షలు, దూళిమిట్ట పీఎస్‌కు రూ.28.14 లక్షలు, హైస్కూల్‌కు రూ.57.12 లక్షలు, తోర్నాల పీఎస్‌కు రూ. 65.65 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. పనులు పూర్తయిన పాఠశాలలకు, కొద్దిపాటి అసంపూర్తి పనులున్న వాటిని పూర్తి చేసి కాంట్రాక్టర్లు రంగులు వేయకుండానే అసంపూర్తిగా వదిలేశారు. దీంతో రంగుడబ్బాలు పాఠశాలల్లోని స్టోర్‌రూంలకే పరిమితమయ్యాయి.





ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న సుహాసినిరెడ్డి

వెల్దుర్తి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ విద్యార్థి కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మనేపల్లి ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పది పరీక్షల సమయం దగ్గర పడుతుందని విద్యార్థులు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలకు ప్రహరీ, సైన్స్ పరికరాలు, లైబ్రరీ పుస్తకాలు, మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులు ఆమెను కోరారు. తప్పకుండా కృషి చేస్తానని, అలాగే పలువురు దాతలు కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే మనేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి ఉన్నారు. అలాగే సెహగల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మనేపల్లి గ్రామ శివారులో చెక్‌డ్యాం నిర్మాణానికి సుహాసినిరెడ్డితో కలిసి సంస్థ ప్రతినిధులు సోమవారం భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.

అత్యవసర సేవలకు అంబులెన్స్

నిజాంపేట/హవేళిఘణపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : అత్యవసర సేవలకు అంబులెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం అంబులెన్స్ ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు సకాలంలో అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అనంతరం ఇటీవల మృతిచెందిన జర్నలిస్ట్ నర్సాగౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుప్రభాతరావు, ముత్యంరెడ్డి, అమర్‌సేనారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నసీరోద్దీన్, మహేందర్ మారుతి పాల్గొన్నారు. అలాగే హవేళిఘణపూర్ మండలం భూర్గుపల్లిలో మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు లెంక కిష్టయ్య, గాజిరెడ్డిపల్లి, పోచమ్మరాల్, సుల్తాన్‌పూర్ కార్యకర్తల కుటుంబీకులు వివిధ కారణాలతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు వారి కుటుంబీకులను సోమవారం పరామర్శించారు.

మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన

కొండాపూర్,జనవరి 6(ఆంధ్రజ్యోతి) : ఈ రోజుల్లో కూడా మూఢ విశ్వాసల వైపు మొగ్గు చూపడం దారుణమని జిల్లా జానవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సీహెచ్ కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూఢ నమ్మకాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మట్టిలో మంట, గాజుసీసా పెంకులపై నడువడం, నిమ్మకాయ నుంచి రక్తం తీయడం తదితరాల వెనుక ఉన్న నిజాలను వివరించారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా కార్యదర్శి వరప్రసాద్, సభ్యులు భూమయ్య మల్లేషం, లలిత, రాములు, అర్చన, నాగేశ్వర్ పాల్గొన్నారు.



మట్టిలో మంట పుట్టించే విధానాన్ని వివరిస్తున్న జేవీవీ సభ్యులు





పసందుగా పచ్చికందుల పండుగ

● తెలంగాణ సంస్కృతి వంటకాల ప్రదర్శన ● సీజనల్ ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన

ప్రస్తుతం మాయాదారి జబ్బులు మంచాన పడేస్తున్నాయి. కొత్త రోగాలు ఒంటిని గుల్ల చేస్తున్నాయి. 40 ఏళ్లు దాటకముందే నరాల బలహీనతలు, ముప్పై రాకమందే మోకాళ్ల నొప్పులతో జనాలు అవస్థలు పడుతున్నారు. మాట్లాడుతుండగానే గుండె జబ్బులు మనుషులను దూరం చేస్తున్నాయి. చెప్పలేని రోగాలతో తిప్పలు పడటానికి మన దినచర్యతో పాటుగా మన ఆహారపు అలవాట్లే ప్రధాన కారణమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో సీజనల్‌గా లభించే పండ్లు, కూరగాయలు, పంటలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. వాటి వల్ల లభించే లాభాలను తెలుసుకోవాల్సి ఆవశ్యకత ఉంది. అలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు సిద్దిపేట డిగ్రీ కళాశాల తెలుగు విభాగం విద్యార్థులు.


వివిధ రకాల వంటకాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



సిద్దిపేట కల్చరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో పచ్చికందుల పండుగ అనే కార్యక్రమం నిర్వహించారు. నవకల్పన అంశానికి సంబంధించి, తెలంగాణ ఆహార సంస్కృతిని తెలిపే ఉద్దేశంతో ఏకో ఫ్రెండ్లీ ప్రోగ్రాంలో భాగంగా కంది చెట్టు వద్ద పూజలు చేసి దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సునీత, తెలుగుశాఖ అధ్యక్షుడు మట్టా సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సీజనల్‌గా దొరికే ఆహారం సక్రమంగా వాడితే అందరు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పూర్వీకులు అందించిన ఆహారపు ఆలవాట్లపై ప్రస్తుతం అవగాహన, వాటి ఉపయోగాల పట్ల చైతన్యం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తెలంగాణ ఆహార సంస్కృతి ఎంత సరళమైనదో, అంత స్వచ్ఛమైనదన్నారు. జంక్ ఫుడ్, రెడీమేడ్ ఫుడ్ స్థానంలో స్థానికమైన, సహజమైన ఆరోగ్యకరమైన ఆహారంపై అభిమానం కల్గించటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రాణవాయువు నుంచి పదార్థం వరకు ప్రకృతితోనే మనిషి జీవితం ముడిపడి ఉందని, ప్రకృతిని అర్థం చేసుకుని వనరులను కాపాడుకోవాలని సూచించారు.

ఆకట్టుకున్న వంటకాల ప్రదర్శన

సిద్దిపేట డిగ్రీ కళాశాలలోని ఎంఏ తెలుగు విద్యార్థులు తయారు చేసిన తెలంగాణ సంస్కృతి వంటకాలు ఆకట్టుకున్నాయి. చలికాలంలో స్థానికంగా పండే పచ్చి కందులతో చేసిన తీరొక్క వంటలను ప్రదర్శించారు. ఆ పదార్థాలు తయారు చేసే విధానం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. 80 రకాల వంటకాలను ప్రదర్శించారు. సంప్రదాయాల వంటలైన గుడాలు, కుడుములు, సర్వపిండి, రొట్టె, బగారన్నం, ఉడుకబెట్టిన కందికాయ, అట్టు, బక్యాలు, పాయసం, గారెలు, కూరలు, పప్పులు, పులుసులు, ఆధునిక వంటకాలైన ఇడ్లీ, వడ, బజ్జీలు, బిర్యానీ, కందుల సేమ్యా, కందుల నూడుల్స్, కందుల మిక్చర్, కందుల లడ్డూ తదితర రకాలను ప్రదర్శించారు.

కందులలో చాలా పోషకాలు..



నేను ఉడకబెట్టిన కందులు, గుడాలు చేశాను. ప్రకృతి సహజ సిద్ధంగా అందించే ఆహారం వల్ల శరీరానికి చాలా ప్రయోజనం చేకూరుతుంది. మా ఎంఏ తెలుగు విభాగాధిపతి సంపత్ కుమార్‌సార్ ఆలోచనతో ఈ కార్యక్రమంలో పాల్గొని చాలా విషయాలు నేర్చుకున్నాం. కందులు అనేవి చాలా ఏళ్లుగా పండిస్తున్నాం. ఇందులో చాలా పోషకాలు ఉంటాయి. వీటిని ఆహారంగా తీసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

- అన్నసాగర్ మల్లీశ్వరీ, ఎంఏ, తెలుగు అందోల్, సంగారెడ్డి జిల్లా

సీజనల్ ఆహారంతో ఆరోగ్యం..



కందులతో ఇన్ని రకాల వంటలు చేయవచ్చా అని అనిపించింది. ఈ కార్యక్రమం ద్వారా చాలా నేర్చుకున్నాం. సీజనల్‌గా స్థానికంగా పండే ఆహారం ద్వారా ఎలాంటి ప్రయోజనాలు వస్తాయో తెలుసుకున్నాం. నేను కందుల గారెలు, వరి పిండి రొట్టెలు, కంది పకోడి, ఆవిరితో ఉడికించిన కందిని ప్రదర్శనలో పెట్టాను. కందుల తింటే దగ్గు, చర్మ వ్యాధులు దూరమవతాయి.

-రాజశేఖర్ , ఎంఏ తెలుగు విద్యార్థి

సీఎం రేవంత్‌రెడ్డినే తొలగిద్దాం

● ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్
● సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు మద్దతు


సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న కేఏ పాల్

సిద్దిపేట అర్బన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్షా ఉద్యోగులను సీఎం రేవంత్‌రెడ్డి తొలగిస్తే.. ఆయనను కూడా పదవి నుంచి తొలగిద్దామని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కేఏ పాల్ అన్నారు. సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం వద్ద గత 29 రోజులుగా కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు ఆయన సోమవారం సంఘీభావం తెలిపారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆయన సమ్మె శిబిరానికి చేరుకుని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి గౌరవ స్థానాన్ని పొందుతున్న వారిని రోడ్డుపై కూర్చోబెట్టడం మంచిది కాదని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. హరీష్‌రావు సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్య పరిష్కారానికి అండగా నిలబడాలని కోరుకుంటున్నారని, ఆయనను దేవుడు చల్లగా చూడాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపు ట్రెస్మా రాష్ట్ర సమావేశం

● ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు


సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర నాయకులు

పటాన్‌చెరు, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఈ నెల 8న గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రెస్మా) రాష్ట్ర జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు మధుసూధన్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పటాన్‌చెరులోని ఎస్‌వీఆర్ గార్డెన్స్‌లో జరిగే ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు హాజరవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11వేల ప్రైవేటు పాఠశాలల్లో 35లక్షల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు. వేలాది మంది ఉపాధ్యాయులు ఉపాధి పొందుతున్నారన్నారు. ఈ క్రమంలో యాజమాన్యాలు అనేక సవాళ్లను, సమస్యలను ఎదుర్కొంటున్నాయన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు సంఘం కృషి చేస్తోందన్నారు.

బ్యాక్టీరియా సంక్రమణలను ఎదుర్కోవచ్చు

● నైపర్ ప్రొఫెసర్ పీవీ భరతం


పీ.వీ.భరతంను సత్కరిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు రూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : నూతన చికిత్స లక్ష్యాలతో బ్యాక్టీరియా సంక్రమణలను ఎదుర్కోవచ్చని మొహాలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) ప్రొఫెసర్ పీ.వీ.భరతం అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో యాంటీబాక్టీరియల్‌కు సంబంధించిన అంశంపై సోమవారం ఆయన అతిథ్య ఉపన్యాసనం చేశారు. తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించి, సత్కరించారు. కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ అబిద్ అబ్దుల్లా వనీ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్ర కార్యనిర్వహణాధికారిగా విశ్వనాథశర్మ


బాధ్యతలు చేపడుతున్న విశ్వనాథశర్మ

వర్గల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వర్గల్ మండలం నాచారం నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రం కార్యనిర్వహణాధికారిగా పి. విశ్వనాథ శర్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రెగ్యులర్ విధులు నిర్వహిస్తున్న పి. విశ్వనాథ శర్మ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు ఇక్కడ అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు నాచగిరి క్షేత్రంలో కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహించిన ఎస్.అన్నపూర్ణ హైదరాబాద్ చిక్కడపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లారు. విశ్వనాథ శర్మకు ఆలయ అర్చకులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఎక్స్‌కవేటర్‌కు నిప్పు.. పూర్తిగా దగ్ధం


దగ్ధమవుతున్న జేసీబీ

జగదేవ్‌పూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు ఎక్స్‌కవేటర్‌కు నిప్పు పెట్టారు. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన మరాఠీ బాలస్వామి ఎక్స్‌కవేటర్‌ను నడుపుతూ ఉపాధి పొందుతున్నారు. రోజు మాదిరిగానే గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో ఎక్స్‌కవేటర్‌ను ఉంచారు. ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వెళ్లారు. సోమవారం గ్రామానికి వచ్చి చూసేసరికి జేసీబీ పూర్తిగా దగ్ధమై కనిపించింది. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ చంద్రమోహన్ గ్రామానికి చేరుకొని ఘటన వివరాలపై ఆరా తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జహీరాబాద్ అభివృద్ధికి కృషి

● ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్


మాట్లాడుతున్న ఎంపీ సురేస్‌కుమార్ షెట్కార్

జహీరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : జహీరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తామని జహీరాబాద్ ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్ , సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీ గెస్ట్‌హౌజ్‌లో సోమవారం వివిధ శాఖల అధికారులతో అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. జహీరాబాద్ పట్టణంలో రూ.90 కోట్లతో చేపడుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి, బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల పథకాలు, తదితర అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా పాడైన రోడ్లకు త్వరిత గతిన మరమ్మతులు చేయాలన్నారు. పలుచోట్ల భూసేకరణ జాప్యంపై దృష్టి పెట్టి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఆర్డీవో రాంరెడ్డికి సూచించారు. ఎలాంటి ఇబ్బందులున్నా తమదృష్టికి తీసుకురావాలన్నారు. అభివృద్ధి పనుల్లో అలసత్వం పనికిరాదని అధికారులను హెచ్చరించారు. అందరం కలిసి జహీరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, టీఎస్ఐడీసీ మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

● నారాయణఖేడ్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన జక్కిడి శివ చరణ్‌రెడ్డి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీ అభినందించారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య


కృష్ణ మృతదేహం

మాసాయిపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన విరాల ప్రకారం మాసాయిపేట మండలం నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన జింక కృష్ణ(45) తాగుడుకు బానిసై తరచుగా కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. ఈ నేపత్యంలో సోమవారం గ్రామంలోని తన గుడిసెలో చీరతో ఉరివేసుకొని అత్మహత్య చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చైతన్య కుమార్‌రెడ్డి తెలిపారు.

ఇంటి తాళం పగులకొట్టి చోరీ

● 5తులాల బంగారం, రూ.5 లక్షలు తస్కరణ

దుబ్బాక, జనవరి6(ఆంధ్రజ్యోతి): తాళం పగులగొట్టి చోరీకి పాల్పడిన సంఘటనం దుబ్బాక మండలం రామక్కపేటలో చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 4న గ్రామానికి చెందిన సింగెపు బాలయ్య ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి ఆదివారం రాత్రి వచ్చి చూసేసరికి ఇంటి తాళం, లోపల ఉన్న బీరువా తాళం పగుల కొట్టి ఉన్నది. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని 5తులాల బంగారు నగలు, రూ.5లక్షల నగదును కనిపించలేదు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దుబ్బాక ఎస్ఐ తెలిపారు.

వైభవంగా మల్లన్న కల్యాణం


బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్తున్న యాదవ కుటుంబాలు

● హాజరైన పీఠాధిపతి మాధవానందస్వామి, ఎమ్మెల్యే

నర్సాపూర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): నర్సాపూర్ సమీపంలోని మర్కతమల్లికార్జునస్వామి ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు యాదవసంఘం ఆధ్వర్యంలో వైభవంగా సాగుతున్నాయి. సోమవారం స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం బోనాలతో స్వామి వారి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. కల్యాణానికి రాంపూర్ పీఠాధిపతి మాధవానందస్వామి హాజరై పూజలు నిర్వహించి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ రాజమణిమురళిధర్‌యాదవ్, లేబర్ వెల్ఫేర్‌బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, కౌన్సిలర్లు రాజేందర్,బుచ్చేస్‌యాదవ్, యాదగిరి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళిధర్‌యాదవ్, రఘువీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారి శ్రీధర్‌గుప్తా భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

అదుపు తప్పిన స్కూల్ బస్సు

● బైక్‌ను ఢీకొని రోడ్డుపక్కకు దూసుకెళ్లిన వైనం
● వ్యక్తి పరిస్థితి విషమం.. విద్యార్థులకు స్వల్ప గాయాలు





ఘటనా స్థలంలో బస్సు, గాయపడిన ప్రకాశ్ (ఇన్‌సెట్లో)

పుల్‌కల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): స్కూల్ బస్సు రోడ్డు పక్కకు దూసుకెళ్లడంతో ఒకరు తీవ్రంగా గాయపడగా, పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామ శివారులోని ఎంఎన్ఆర్ పాఠశాల బస్సు సోమవారం సాయంత్రం పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ పెద్దగొల్ల అంజనేయులు విద్యార్థులను ఎక్కించుకుని గ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో ముదిమాణిక్యం చౌరస్తా వద్దకు రాగానే మిన్‌పూర్ గిరిజన తండాకు చెందిన బానోత్ ప్రకాశ్ (36) బైక్‌పై పుల్కల్ నుంచి తండాకు వెళ్తున్నారు. బస్సు అదుపు తప్పి బైక్‌ను ఢీకొడుతూ రోడ్డు పక్కకు దూసుకువెళ్లడంతో ప్రకాశ్ తలకు బలమైన గాయాలుకావడంతోపాటు చేయి విరిగింది. పలువురు విద్యార్థులకు సల్ప గాయాలయ్యాయి. ప్రకాశ్‌ను చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. స్వల్ప గాయాలు మినహా విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరుగకపోవడం ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు పుల్కల్ ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నిషేధిత మాంజా స్వాధీనం


స్వాధీనం చేసుకున్న చైనా మాంజా

గజ్వేల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): గజ్వేల్ పట్టణంలోని పతంగుల దుకాణాలపై సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. గజ్వేల్ పట్టణంలో చైనా మాంజా విక్రయిస్తున్నారని సమాచారంతో పలు దుకాణాల్లో తనిఖీలు చేసి నిషేధిత చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు. వాటిని విక్రయిస్తున్న గౌసోద్దీన్‌పై కేసు నమోదు చేసినట్లు గజ్వేల్ పోలీసులు తెలిపారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

● రెండు దాబాలకు నోటీసులు జారీ


కందిలోని కింగ్స్ దాబాలో కలర్‌తో చేసిన వంటకాలను పారబోయిస్తున్న అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అమృతశ్రీ

సంగారెడ్డి అర్బన్, జనవరి 6(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా కంది మండల పరిధిలోని పలు దాబాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు చేశారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అమృత శ్రీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీషిక, రాజేశ్వర్‌ల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అమృతశ్రీ మాట్లాడుతూ కందిలోని కింగ్స్, కింగ్స్-2 దాబాలను విస్తృతంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. శాంపిల్స్ సేకరించి, పరిశుభ్రత మెరుగుపర్చుకోవాలని నోటీసులు ఇచ్చామన్నారు. కలర్ వేసి వండిన పలు వంటకాలను పారబోశామని తెలిపారు. దాబాల్లో పరిశుభ్రత పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతుల ఆందోళన

శివ్వంపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : సెహగల్ ఫౌండేషన్ తీరుకు నిరసనగా రైతులు ఆందోళన చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామంలో పంట పొలాల్లో బావులను పూడ్చివేస్తామని సెహగల్ ఫౌండేషన్ ప్రతినిధులు చెప్పడంతో రైతులు పొలాల్లో నాటు వేయలేదు. అంతేకాకుండా లోడ్‌తో వచ్చే వాహనాల కసం మట్టి రోడ్డు కూడా వేశారు. తీరా ఇప్పుడు బావుల పూడ్చివేతే టార్గెట్ అయిపోయిందని ఫౌండేషన్ ప్రతినిధులు చెప్పడంతో రైతులు కంగుతిన్నారు. దీంతో సోమవారం సదరు ఫౌండేషన్ ఇటాచి వాహనం వద్ద ఆందోళన చేశారు. పలువురు రైతులు మాట్లాడుతూ సంస్థ ప్రతినిధుల మాటలు నమ్మి మోసపోయమన్నారు. కార్యక్రమంలో రైతులు కల్లూరి రాములు, పద్మయ్య, నర్సింహులు, సత్తయ్య, వేమారెడ్డి ఉన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

● డీటీవో వెంకటస్వామి


ఆర్టీసీ డ్రైవర్లను సన్మానిస్తున్న డీటీవో వెంకటస్వామి, ఆర్ఎం ప్రభులత

మెదక్ అర్బన్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని జిల్లా రవాణాశాఖ అధికారి(డీటీవో) వెంకటస్వామి ఆర్టీసీ డ్రైవర్లకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక బస్ డిపోలోని గ్యారేజ్‌లో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... ప్రతి రోజు రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ.. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. ఆర్ఎం ప్రభులత మాట్లాడుతూ..డ్రైవర్లు సమయ పాలన పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లు ఉపయోగించొద్దన్నారు. చలికాలం మంచు కారణంగా ఓవర్‌టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళ ఉద్యోగులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. డిసెంబర్ నెలలో అత్యధిక ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు నగదు అవార్డులను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎం సురేఖ, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ


రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన గురుకుల విద్యార్థులు

హవేళిఘణపూర్, జనవరి6;(ఆంధ్రజ్యోతి); మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. రెంజుకిషోటోకాన్ కరాటే వ్యవస్థాపక అధ్యక్షుడు నగేష్ మాస్టర్● ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో 87 మంది గురుకుల విద్యార్థులకు 43 మందికి గోల్డ్, 20 మందికి సిల్వర్, 24 మందికి కాంస్య మెడల్స్ సాధించినట్లు గురుకుల ప్రిన్సిపాల్ సృజన సోమవారం తెలిపారు. కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, ప్రిన్సిపాల్ అభినందించారు.

కొమురవెల్లిలో బొలెరో టైర్ల అపహరణ

చేర్యాల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయ సమీపంలో రోడ్డుపక్కన పార్కింగ్ చేసిన బొలెరో వాహనం టైర్లను ఆగంతకులు ఇటీవల అపహరించుకుపోయారు. మల్లన్న ఆలయంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి సమీపంలోని ఓ ప్రైవేటు ఇంట్లో అద్దెకు నివసిస్తుండగా, ఇంటి ఆవరణలో బొలెరో వాహనాన్ని పార్కింగ్ చేసుకున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు రెండురోజుల క్రితం గ్రానైట్ రాళ్లను బ్యానెట్ కిందపెట్టి రెండు టైర్లను దొంగిలించుకుపోయారు. ఈ విషయమై బాధితుడు కొమురవెల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా పోలీసులు నిందితుడిని పట్టుకున్నట్లు తెలిసింది.



'కార్పొరేట్'కు దీటుగా..

- ప్రశంసలు అందుకుంటున్న జక్కాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల
- వినూత్న వ్యూహాలతో పోటీ పరీక్షల్లో రాణిస్తున్న విద్యార్థులు
- ప్రత్యేక టైంటేబుల్, అంకిత భావంతో ఉపాధ్యాయుల బోధన



జక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

సిద్దిపేట రూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నారాయణరావుపేట మండలంలోని జక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనితీరు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పోటీపడుతూ ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్నది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా, బోధనలో మిగతా పాఠశాలకు భిన్నంగా ఆదర్శంగా నిలుస్తున్నది. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు ఒకే రకమైన ప్రాధాన్యత, స్వతహాగా చదువుకునే స్పృహ కలిగించే వాతావరణం, బోధన, అభ్యసన ప్రక్రియను సుసంపన్నం చేసే కార్యాచరణ ప్రణాళికలు జక్కాపూర్ పాఠశాలకే ప్రత్యేకం.

పోటీ పరీక్షల్లో ఎప్పుడూ ముందే..

ప్రతి ఏటా పదో తరగతి విద్యార్థులకు ఒక్కో సబ్జెక్టు వారీగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో టాలెంట్ టెస్టులు నిర్వహిస్తుంటారు. ఏ సబ్జెక్టులోనైనా సరే విద్యార్థులు రాణించడం గమనార్హం. ఇటీవల గణిత శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో పదో తరగతి విద్యార్థిని ఈర్ల సౌమ్య 60 మార్కులకు గాను 58 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి అందరి మన్ననలు పొందారు.



పాఠశాలలో పేరెంట్స్ సమావేశం (ఫైల్)

సాధారణ టైం టేబుల్‌కు భిన్నంగా..

గ్రామస్థులు, యువత సహకారంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం సాధారణ టైం టేబుల్ కంటే భిన్నంగా జక్కాపూర్ పాఠశాల టైం టేబుల్ ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం, సాయంత్రం అన్ని తరగతులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సాధారణంగా ప్రతి పాఠశాలలో నాలుగు ఎఫ్ఏ పరీక్షలు, రెండు ఎస్ఏ పరీక్షలు నిర్వహిస్తారు. కానీ జక్కాపూర్ పాఠశాలలో ప్రతీ తరగతిలో, ప్రతీ సబ్జెక్టులో నిర్వహించే పరీక్షల సంఖ్య దాదాపు 20కి మించి ఉంటాయి. ప్రతీ ప్రశ్నా పత్రం ప్రింటెడ్ రూపంలో రూపొందిస్తారు. ప్రతి నెలా జరిగే తల్లిదండ్రుల సమావేశం, అదేవిధంగా తల్లిదండ్రులతో ప్రతీ క్లాస్ టీచర్ తరచుగా ఫోన్లో మాట్లాడుతూ విద్యార్థులను అభ్యసన పట్ల ఆసక్తి కలిగే విధంగా సిద్ధం చేస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి బాసర ట్రిబుల్ ఐటీలో చేరే విద్యార్థుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. ఈ ఏడాది ఐదుగురు విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలో పూర్తిగా ఉచితంగా విద్యను అభ్యసించేందుకు ఎంపికయ్యారు.



ప్రత్యేక స్టడీఅవర్‌లో చదువుకుంటున్న విద్యార్థులు

ఉపకార వేతనాలకు ఎంపిక

ప్రతి సంవత్సరం 8వ తరగతి విద్యార్థులు ఉపకార వేతనం అర్హత సాధించడానికి నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో గడిచిన నాలుగేళ్లలో 34 మంది విద్యార్థులు అర్హత సాధించి ఉపకార వేతనాలు పొందుతున్నారు. అంతేకాదు ఏటా నిర్వహించే ఎన్ఎంఎంఎస్ అర్హత పరీక్షలల్లో వరుసగా మూడుసార్లు జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించారు.

ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే..



గణిత శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో రాష్ట్ర ప్రథమ ర్యాంకును ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోనే సాధించా. సబ్జెక్టుల వారిగా ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తారు. సులభంగా అర్థమయ్యేలా ప్రత్యేకంగా మెటీరియల్ అందించడంతో పాటు ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నారు.

-ఈర్ల సౌమ్య, 10వ తరగతి విద్యార్థిని

సమష్టి కృషితో సాధ్యమైంది



మా ఉపాధ్యాయుల టీం వర్క్ అభినందనీయం ప్రతీ సబ్జెక్ట్ టీచర్ అంకితభావంతో, పాఠశాల పనివేళలతో సంబంధం లేకుండా అదనపు సమయాన్ని కేటాయిస్తూ పని చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామస్థుల సహకారం కూడా మరువలేనిది.

-షౌకత్ అలీ, ప్రధానోపాధ్యాయుడు

రెవెన్యూ డివిజన్ సాధించే వరకు పోరాటం ఆగదు

- జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య

సిద్దిపేట అర్బన్/చేర్యాల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలని కొంతకాలంగా ఎన్నో పోరాటాలు నిర్వహిస్తున్నామని రెవెన్యూ డివిజన్ సాధించే వరకు తమ ఉద్యమాన్ని ఆపేది లేదని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ కమిటీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య అన్నారు. సోమవారం చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ, టీడీపీ తదితర పార్టీల నాయకులు సోమవారం స్థానిక అంగడి బజారులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం చేర్యాల నుంచి సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం వరకు సుమారు 80 వాహనాలలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రెవెన్యూపర సేవల విషయంలో చేర్యాల ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. చారిత్రకంగా, భౌగోళికంగా అన్ని అర్హతలున్న చేర్యాలపై వివక్ష వహించడం తగదన్నారు. రెవెన్యూ డివిజన్‌తోనే న్యాయంచేకూరుతుందన్నారు. అసెంబ్లీ సాక్షిగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేర్యాల రెవెన్యూ డివిజన్ కావాలని వాదించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టతనివ్వకపోవడం సమంజసం కాదన్నారు. గతంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం ధర్నా నిర్వహిస్తున్నప్పుడు ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా పాల్గొని మాట ఇచ్చారని తర్వాత నిండు సభలో ముఖ్యమంత్రి కూడా చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇరువురు తమ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయకుంటే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు అంకుగారి స్వరూపారాణి, ఆముదాల మల్లారెడ్డి, బూరుగు సురేశ్, పుర్మ వెంకటరెడ్డి, ఒగ్గు రాజు, ఇర్రి ఉమారెడ్డి, ముస్త్యాల బాల నర్సయ్య, పుల్లంపల్లి కరుణాకర్, శివగారి అంజయ్య, జింకల పర్వతాలుయాదవ్, మంచాల కొండయ్య, పచ్చిమడ్ల మానస, మీస పార్వతి, బొంగు రాజేందర్‌రెడ్డి, ముస్త్యాల నాగేశ్వర్‌రావు, పోతుగంటి రాందాస్, భూమిగారి రాజేందర్, మంద యాదగిరి, గదరాజు యాదగిరి, దాసరి ప్రశాంత్, కొంగరి వెంకట్‌మావో, బంగారిగల్ల కిరణ్, యాట భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



చేర్యాల పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న జేఏసీ నాయకులు

రాష్ట్రస్థాయి కరాటేలో విద్యార్థుల ప్రతిభ



రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో

నంగునూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): హన్మకొండ జిల్లా పరకాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో నంగునూరు శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి 16 మెడల్స్‌ను సొంతం చేసుకున్నారని ఎంఈవో దేశిరెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో 5 బంగారు, 5 వెండి, 6 కాంస్య పతకాలు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారని తెలిపారు. చిల్డ్రన్ కట ఈవెంట్ లో సాధించిన పతకాలు, ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను సోమవారం ఎంఈవో దేశిరెడ్డి విద్యార్థులకు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మోర అంజయ్య, కరెస్పాండెంట్ మోర లావణ్య, కరాటే టీచర్స్ భూక్యా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగా టీచర్లకు బాబా రాందేవ్ ఆశీస్సులు

సిద్దిపేట కల్చరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేటకు చెందిన యోగా టీచర్లకు స్వామి రాందేవ్‌బాబా ఆశీస్సులు అందజేశారు. హరిద్వార్‌లోని పతంజలి యోగా పీఠంలో రాష్ట్రీయ కార్యకరణి సమావేశ శిబిరం నిర్వహించారు. ఈ నెల 1 నుంచి 5వరకు జరిగిన సమావేశంలో సిద్దిపేట జిల్లా భారత స్వాభిమాన్ ట్రస్ట్ యువభారత్ ప్రభారి బున్నాద్రి కిషన్, బచ్చల అభిషేక్ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి బాబా రాందేవ్ ఆశీస్సులు అందజేసి, ప్రశంసించారు. యోగా ఫలాలను అందరికీ అందించాలని, గ్రామాల్లో కూడా యోగాను విస్తరించాలని సూచించారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

దుబ్బాక, జనవరి 6(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జోనల్ అధికారి ప్రత్యూష పేర్కొన్నారు. సోమవారం దుబ్బాక మండలం రామక్కపేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల, దుబ్బాకలోని బాలుర గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. గురుకులాల్లోని వంటగదులను, విద్యార్థులకు తయారు చేసిన భోజనాన్ని, గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థులకు మోను ప్రకారం భోజనం అందిస్తున్నట్టు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు కష్టం తేకాకుండా ఇష్టంతో చదవడం వలన మంచిఫలితాలను సాధించవచ్చునని తెలిపారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ సుజాత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మహిళలే కీలకం

(5వ పేజీ తరువాయి)

రిజర్వేషన్లను త్వరగా ప్రకటించాలని ఆశావహులు కోరుతున్నారు. గతేడాది ఫిబ్రవరిలోనే గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసింది. ఏడాది కాలంగా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 514 గ్రామపంచాయతీలు, 4,566 వార్డులున్నాయి. ఇక 26 మండలాలకు జడ్పీటీసీలు, 229 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అదే విధంగా ఈనెల 27తో జిల్లాలోని దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగుస్తోంది. వీటికి కూడా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు చేపడుతున్నారు. అయితే రిజర్వేషన్ల ప్రకటనే కీలకం కాబోతున్నది.

ఉద్యాన ఉత్సవ్‌కు తరలిన రైతులు

జగదేవ్‌పూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి నిలయం, బొల్లారం, సికింద్రాబాద్ నందు ఈ నెల 2 నుంచి 13వ తేదీ వరకు జరుగుతున్న ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు మండలం నుంచి సోమవారం 30 మంది రైతులు తరలివెళ్లినట్లు మండల ఏవో తెలిపారు.

యాసంగి సాగు నీటి కోసం రైతన్నల ఎదురుచూపులు

గజ్వేల్ రూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలోని కూడవెల్లి వాగులోకి మల్లన్నసాగర్ నుంచి వెంటనే నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రతి ఏటా ఇప్పటి వరకే ఒక దఫా నీటిని విడుదల చేసి సాగుకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉండేది. ఈ సారి జాప్యం జరగడంతో రైతులు నీటి కోసం ఎదురుచూస్తున్నారు. కూడవెల్లి వాగు ద్వారా సుమారు 50వేల ఎకరాలకు సాగు నీరు అందడం గమనార్హం. కొడకండ్లలో మల్లన్నసాగర్ కాలువ లింక్ గ్రావిటి కెనాల్ ద్వారా నీరు కూడవెల్లి వాగులోకి చేరుతుంది. అన్నదాతల ఆవేదన అర్థం చేసుకొని వెంటనే నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

రాయపోల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మక్కపల్లికి చెందిన ఇప్ప దయాకర్ ఇటీవల తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. ఈమేరకు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నాడు. సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేసి సోమవారం బాధితుడికి అందజేసినట్లు ఎస్ఐ రఘుపతి పేర్కొన్నారు.

సంక్షేమ హాస్టళ్లను ఒక్కసారైనా సందర్శించారా?




తొగుటలో మాట్లాడుతున్న కాంగ్రెస్ దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజాసమస్యలు పట్టించుకోకుండా ప్రజాధనాన్ని దోచుకుతిన్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత, దుబ్బాక పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం తొగుట మండలం గుడికందుల గ్రామంలో రూ.25 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి రైతుల పేరుతో రోడ్లపై కూచుని సిగ్గులేకుండా ధర్నాలు ఎలా చేస్తాడని మండిపడ్డారు. ప్రభుత్వంలో ఉన్నపుడు రైతు బిడ్డలు చదువుకునే సంక్షేమ హాస్టళ్లను ఒక్కసారైనా బీఆర్ఎస్ నేతలు విజిట్ చేశారా అని ప్రశ్నించారు. అధికారం కోల్పోగానే నేడు బీఆర్ఎస్ నేతలు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు. రైతులకు రైతు భరోసా కింద రూ.12వేలు ఆర్థిక సహాయం చేయడంతో పాటు 2లక్షల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం తొగుట- రాంపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ చెరుకు విజయ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, ఉపాధ్యక్షుడు చిక్కుడు ఉప్పలయ్య, నాయకులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏరువాక శాస్త్రవేత్తలు

సిద్దిపేట రూరల్/దౌల్తాబాద్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో ఆరుతడి పంటలైన మొక్కజొన్న, మిరప, శనగ, పొద్దుతిరుగుడు, వేరుశనగ పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధనాస్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీదేవి రైతులకు సూచించారు. సోమవారం వ్యవసాయ పరిశోధనా స్థానం మరియు ఏరువాక కేంద్రం తోర్నాల శాస్త్రవేత్తల బృందం సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్, తొగుట మండలం గోవర్ధనగిరి, కనుగల్, దౌల్తాబాద్ మండలం గాజులపల్లి, లింగారాజుపల్లి, తిరుమలాపూర్ గ్రామాల్లో ఆరుతడి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితులలో మొక్కజొన్నలో ఆకుమాడు తెగులు, మిరపలో ఆకుమచ్చ తెగులు, వేరుశనగలో మొదలు కుళ్లు నివారణకు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు.



తెగుళ్ల నివారణ చర్యలను రైతులకు సూచిస్తున్న శాస్త్రవేత్తలు

రైతు భరోసా తగ్గింపు నయవంచనే



నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది వద్ద సిద్దిపేట-సిరిసిల్లా రోడ్డుపై బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో

జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు

దుబ్బాక/సిద్దిపేట రూరల్/హుస్నాబాద్ టౌన్/కోహెడ/చిన్నకోడూరు/నంగునూరు/అక్కన్నపేట, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఎకరాకు రూ.15వేలను అందిస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా రూ.12వేలను ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులపై రాస్తారోకో చేసి ఆందోళనలు చేపట్టారు. దుబ్బాక మండలం హబ్షీపూర్ చౌరస్తాలోని మెదక్- ఎల్కతుర్తి జాతీయరహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుభరోసాను రూ.15 వేలు ఇస్తానన్న ప్రభుత్వం రూ.12వేలను ప్రకటించడం చూస్తే ఈ ప్రభుత్వం రైతులపాలిట నయవంచక ప్రభుత్వంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు వర్షాకాలం బోనస్ కూడా ఇవ్వకుండా నిండాముంచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కంటే మెరుగ్గా రైతులకు సేవలందిస్తామని అధికారంలోకి వచ్చాక, సీఎం రేవంత్ ప్రభుత్వం రెండు పర్యాయాలు రైతుబంధ్‌కు ఎగనామం పెట్టిందన్నారు. రాస్తారోకో కారణంగా సుమారు గంటపాటు రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో రాస్తారోకోలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని దుబ్బాక ఎస్ఐ గంగారాజు ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంలో సిద్దిపేట-సిరిసిల్లా రోడ్డుపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోనయ్యగారి ఎల్లయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కోహెడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తిప్పారపు నాగరాజు ఆధ్వర్యంలో రైతులు, నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నకోడూరు తహసీల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపి, తహసీల్దార్ జయలక్ష్మీకి వినతి పత్రం అందజేశారు. నంగునూరు మండలం పాలమాకుల బస్టాండ్ ఎదుట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంగౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. హనుమకొండ-సిద్దిపేట రోడ్డులోని బస్టాండ్ ముందు బైఠాయించారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి చైతన్యకు వినతిపత్రం అందజేశారు. అక్కన్నపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు.



హుస్నాబాద్‌లో నిర్వహించిన ధర్నాలో నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్



చిన్నకోడూరు తహసీల్దార్ జయలక్ష్మికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి స్వాతిరెడ్డి

సిద్దిపేటరూరల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): మహిళలు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలకు ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, జడ్జి స్వాతిరెడ్డి మహిళలకు సూచించారు. సోమవారం నారాయణరావుపేట మండలం బంజేరుపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతిరెడ్డి మాట్లాడుతూ పనిచేసే చోట అనేకమంది లైంగిక వేధింపులను ఎదుర్కొంటున్నారని, వాటిపై ధైర్యంగా పోరాడాలని సూచించారు. ఎవరికైనా న్యాయ పరంగా సమస్య ఉంటే వెంటనే డయల్ 15100కు ఫోన్ చేసి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆశ్రయించాలని సూచించారు. తాము కౌన్సెలింగ్ నిర్వహించి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అప్పటికీ న్యాయం జరగనప్పుడు సరైన న్యాయ సలహాలు అందిస్తామని చెప్పారు కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరాములు, ఎంపీవో శ్రీనివాసరావు, ఐకెపి డిపిఎం కరుణాకర్, ఉపాధి హెచ్ఆర్ మేనేజర్ నర్సింగరావు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి, యూనియన్ బ్యాంకు సిబ్బంది, ఆయా శాఖల అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



విద్యార్థులకు మెమొంటోలను అందజేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

మిరుదొడ్డి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తాము సర్కారు బడుల బలోపేతానికి కృషిచేస్తామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో మండల స్థాయి విద్యాసాంస్కృతిక వేడుకలను ఆయన రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా విద్యాసాంస్కృతిక సంబురాలను నిర్వహించడం హర్షించదగ్గవిషయమన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు మద్దుల సోమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవోలు అంజయ్యగౌడ్, ప్రభుదాస్, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొండపాక, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కొండపాక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ తెలిపారు. ఆరో తరగతి ప్రవేశంతో పాటు పాఠశాలలో ఖాళీగా ఉన్న ఏడు నుంచి పదో తరగతుల్లోని సీట్లకు కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సేంద్రియ వ్యవసాయం చేయాలి

కొండపాక, జనవరి 6 : సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేయడంతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని దేశ్ పాండే ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలో దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు పంటల నిర్వహణపై పలు సూచనలు చేశారు. పంట అవశేషాలు వాటి నిర్వహణ, బయోచర్ తయారీ దాని ప్రయోజనాలను వివరించారు. అలాగే ఉత్తమ రైతుగా కోడెల మల్లేశంను గుర్తించి ఆయనకు సర్టిఫికెట్ అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో దేశ్ పాండే ఫౌండేషన్ సిద్దిపేట ఫీల్డ్ ఫెసిలిటేటర్‌లు టి.దర్గయ్య, డి.రవి, నరేందర్, ఎం.నవీన్ కుమార్ ఉన్నారు.



ఉత్తమ రైతుకు సర్టిఫికెట్ అందచేస్తున్న దేశ్‌పాండే ఫౌండేషన్ ప్రతినిధి

దుబ్బాక నీలకంఠ సంఘం అధ్యక్షుడిగా శ్రీహరి

దుబ్బాక, జనవరి6(ఆంధ్రజ్యోతి): దుబ్బాక నీలకంఠ సంఘం నూతనం కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా బోడశ్రీహరి గెలుపొందారు. సోమవారం నూతన పాలకమండలిని సభ్యులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డి సన్మానించారు. నీలకంఠ సంఘం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కాల్వబ్రహ్మేంద్ర, ప్రధాన కార్యదర్శి కాల్వశ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

శనిగరంలో ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

కోహెడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శనిగరం గ్రామంలో మహిళలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో స్వశక్తి సంఘాల చెందిన 15 గ్రూపుల చెందిన మహిళలు హాజరై ముగ్గులు వేశారు. వీటిని ప్రత్యేకాధికారి, గ్రామ కార్యదర్శి, మాజీ సర్పంచ్ పరిశీలించారు. 5 గ్రూపులను మండల ముగ్గుల పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి శ్రీధర్, గ్రామ కార్యదర్శి చంద్రం, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్, ఐకేపీ సీఏలు రమా, కిరణ్‌బాయి, పుష్ప, రాణి, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

గజ్వేల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నియమ, నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మురళి సూచించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ బస్టాండ్‌లో సాంస్కృతిక సారథి కళాకారులతో కలసి పాటల ద్వారా అవగాహన కల్పించారు.

విద్యార్థులు ఆశావాదంతో ఉండాలి

దౌల్తాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తను ఎంచుకున్న లక్ష్యసాధన కోసం చదువును ఇష్టంగా కొనసాగించి జీవితంపై ఎల్లప్పుడూ ఆశావాదంతో ఉండాలని ఇంటర్ బోర్డు హార్ట్ ఫుల్‌నెస్ ప్రతినిధి నగేష్, కళాశాల ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు టెల్నినస్, హార్ట్‌ఫుల్‌నెస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులకు సమయపాలన, లక్షమార్గం, జీవితం పై స్పష్టత, అనే విషయాలపై తెలియజేశారు. కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ సంపత్ కుమార్, అధ్యాపకులు రాజు, శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, దయానంద్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.